ఊరూరా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు శుక్రవారం ఊరూరా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, పోలీస్ స్టేషన్‌లలో జాతీయ జెండా ఎగురవేసి అమరులకు నివాళులర్పించారు. అవతరం దినోత్సవం సందర్భంగా పలు చోట్ల కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేస్తున్నారు. అలాగే పలు పార్టీ కార్యాలయాల్లో కూడా జాతీయ జెండాను ఎగురవేశారు.

\- సాక్షి నెట్‌వర్క్


నాగార్జునసాగర్ : బుద్ధవనంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి మల్లెపల్లి లక్ష్మయ్య


మిర్యాలగూడ టౌన్ : కోర్టు ఆవరణలో జెండాకు సెల్యూట్ చేస్తున్న ఐదో అదనపు జిల్లా న్యాయమూర్తి కవిత, తదితరులు


గుర్రంపోడులో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు


మిర్యాలగూడ టౌన్ : మున్సిపల్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్


అడవిదేవులపల్లి : మండల పరిషత్ కార్యాలయంలో..


మిర్యాలగూడ : ఎంపీడీఓ కార్యాలయంలో..


మాడుగులపల్లి : తహసీల్దార్ కార్యాలయంలో..


వేములపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో..


మిర్యాలగూడ అర్బన్ : కేఎస్ఎం ప్రభుత్వ కళాశాలలో..


పెద్దవూరలో..


హాలియాలో జాతీయ జెండాకు వందనం సమర్పిస్తున్న ఎంపీపీ, తదితరులు


నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపల్ కార్యాలయంలో..


దేవరకొండ మున్సిపల్ కార్యాలయంలో..


నిడమనూరు : వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో..


తిరుమలగిరిలో..


చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో..


పెద్దఅడిశర్లపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో..


చందంపేట ఎంపీడీఓ కార్యాలయంలో..


కొండమల్లేపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో..


దేవరకొండ : సీపీఐ కార్యాలయంలో..


డిండి : ఎంపీడీఓ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ మాధవరం సునీత

క్లుప్తంగా

గిరిజన శక్తి జిల్లా అధ్యక్షుడిగా ప్రతాప్‌నాయక్



మిర్యాలగూడ అర్బన్ : గిరిజన శక్తి జిల్లా అధ్యక్షుడిగా దామరచర్ల మండలానికి చెందిన కేతావత్ ప్రతాప్ నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శరత్ నాయక్ నియామకపత్రం అందజేశారు. జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతూ వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని ప్రతాప్ నాయక్ అన్నారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

వార్డు సభ్యుడు రాజీనామా


రాజీనామా పత్రాన్ని ఎంపీడీఓకు అందజేస్తున్న వార్డు సభ్యుడు

పెద్దఅడిశర్లపల్లి : గుడిపల్లిని మండలం చేయాలని కోరుతూ ఆ గ్రామ మూడో వార్డు సభ్యుడు గోలి నర్సింహ శుక్రవారం ఎంపీడీఓ మోహన్‌రెడ్డికి రాజీనామా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 307 రోజుల నుంచి దీక్షలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో రాజీనామా చేసినట్లు తెలిపారు. మండల ఏర్పాటుకు కావాల్సిన అర్హతలు గుడిపల్లికి ఉన్నాయని వెంటనే మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుడిపల్లి మండల సమితి నాయకులు గోవర్ధన్, ఎర్ర వెంకటేశ్వర్లు, గోలి రవి, స్వామి, వట్టుపుయాదగిరి, శ్యామ్, కిరణ్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ


కుర్రంపల్లిలో భూమి పూజ చేస్తున్న సర్పంచ్ శ్రీనివాస్

చింతపల్లి : మండల పరిధిలోని కుర్రంపల్లి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు శుక్రవారం స్థానిక సర్పంచ్ బొడ్డు శ్రీనివాస్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జంగయ్య, వార్డు సభ్యులు సైదులు, లింగయ్య, బీఆర్ఎస్ నాయకులు బొడిగం బాలకృష్ణా తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్స్ జిల్లా అధ్యక్షురాలిగా మహేశ్వరి



మిర్యాలగూడ : ఆశ వర్కర్స్ జిల్లా అధ్యక్షురాలిగా దామరచర్ల మండలానికి చెందిన ఆశ వర్కర్ డేగల మహేశ్వరి ఎన్నికై ందని సీఐటీయూ జిల్లా నాయకులు బైరం దయానంద్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా మహేశ్వరి మాట్లాడుతూ ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారానికై తనవంతుగా పోరాటాలు నిర్వహిస్తానని, తన నియామకానికి సహకరించిన వారికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మ, నీలమ్మ, కవిత, ప్రమీల, సంతోష, సైదమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

'బడిబాట'ను విజయవంతం చేయాలి


ర్యాలీలో పాల్గొన్న జెడ్పీటీసీ సైదులు, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు

మాడుగులపల్లి : నేటి నుంచి ప్రారంభంకానున్న బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జెడ్పీటీసీ పుల్లెంల సైదులు కోరారు. మండల కేంద్రంలో జడ్పీఉన్నత, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. శనివారం నుంచి ఈ నెల 17 వరకు ప్రభుత్వం బడిబాట కార్యక్రమ నిర్వహణను ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ గెజిటెడ్ హెచ్ఎం నర్సింహనాయక్, ఉపాధ్యాయులు నాగేశ్వర్ రావు, శ్రీలత, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, వినోద పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

నిడమనూరు : మండల కేంద్రంలో జూనియర్ సివిల్ కోర్టు వద్ద మజ్జిగ పంపిణీ కేంద్రం ఏర్పాటు చేశారు. శుక్రవారం మండలంలో 43 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. చాలా మంది ఎండ నుంచి ఉపశమనం పొందడానికి మజ్జిగ పంపిణీ కేంద్రానికి క్యూ కడుతున్నారు. వారి దాహార్తిని తీర్చడానికి ఎంతగానో ఈ పంపిణీ కేంద్రం ఉపయోగపడుతుంది.

దేవరకొండ పోస్టాఫీసులో ఆధార్ కేంద్రం ఏర్పాటు

దేవరకొండ : ప్రజల సౌకర్యార్థం ఆధార్ కేంద్రాన్ని స్థానిక పోస్టాఫీసులో ఏర్పాటు చేసినట్లు దేవరకొండ సబ్‌డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ మధన్‌మోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదేళ్లలోపు పిల్లలకు ఉచితంగా ఆధార్ నమోదు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. బయోమెట్రిక్ అప్‌డేట్‌కు రూ.100 చిరునామా మార్పు, పుట్టిన తేదీ, మొబైల్ నంబర్ మార్పులకు గాను రూ.50 రుసుము ఉంటుందని తెలిపారు. తపాలశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రం సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రకటన విడుదల చేసిన వారిలో సబ్ పోస్ట్‌మాస్టర్ హేమ్లా, గీతారాణి పాల్గొన్నారు.

ఘనంగా బుడియా బాపు పెద్ద పూజ

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలోని రంగుండ్ల తండాలో గిరిజనులు ఆరాధ్యదైవంగా కొలిచే సేవ్యాసాథ్(బుడియా బాపు) పెద్దపూజను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గిరిజన సంప్రదాయ ప్రకారం ఆలయంలో భోగ్ బండార్ వేసి ఆలయ పీఠాధిపతి, ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పెద్ద పూజ మహోత్సవానికి నలుమూలల నుంచి భారీ సంఖ్యలో భక్తులు రావడంతో వేలాది మందితో ఆలయ ప్రాంగణం కిక్కిరిసి పోయింది. ఈ పెద్ద పూజ మహోత్సవానికి బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కుందూరు జైవీర్‌రెడ్డి, బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 'దశాబ్ది' వేడుకలు


మిర్యాలగూడ : అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు జాతీయ జెండాను ఎగురవేసి అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. అనంతరం అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూకల సరళహన్మంతరెడ్డి, రైతుబంధు సమితి జిలా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, జిల్లా కోఆప్షన్ సభ్యుడు మోసిన్‌అలీ, డీఎస్పీ వెంకటగిరి, మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్, నాయకులు మక్థూంపాషా, బంటు శ్రీనివాస్, మదార్‌బాబా, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, పెండ్యాల పద్మ, నామిరెడ్డి యాదగిరిరెడ్డి, ఇలియాస్, పునాటి లక్ష్మీనారాయణ, కర్నె గోవింద్‌రెడ్డి, ఖాదర్, సాధినేని శ్రీనివాస్, నంద కిశోర్, వింజం రాజేంద్రప్రసాద్, షోయబ్, మట్టపల్లి సైదులుయాదవ్, గడగోజు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే నోముల భగత్


హాలియాలో తెలంగాణ స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్

హాలియా : పోరాడి సాధించుకున్న తెలంగాణ లో అమలవుతున్న అనేక సంక్షేమ పథకాలు నేడు దేశానికే ఆదర్శంగా నిలిచాయని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం హాలియా పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎమ్మెల్యే నోముల భగత్ ఆవిష్కరించారు. ముందుగా అమరవీరుల స్థూపం వద్ద, తెలంగాణ తల్లి. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో రోడ్లు, ఆస్పత్రులు, డిగ్రీ కళాశాల, గురుకుల పాఠశాలలతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎడమ కాల్వ మాజీ వైస్ చైర్మన్ లింగారెడ్డి, మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ సుధాకర్, పట్టణ అధ్యక్షుడు ముత్యాలు, కౌన్సిలర్లు, మార్కెట్ డైరెక్టర్లు, కోఆప్షన్ సభ్యులు, వార్డు అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా మైదానంలో ఆస్పత్రిని ఎలా నిర్మిస్తారు?


ఆస్పత్రి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ అనురాధ

పెద్దవూర : గ్రామీణ క్రీడా మైదానానికి కేటాయించిన స్థలంలో ఆస్పత్రిని ఎలా నిర్మిస్తారని ఎంపీపీ చెన్న అను రాధ అధికారులను ప్రశ్నించింది. శుక్రవారం ఆస్పత్రి నిర్మాణ పనులను ఆమె పరిశీలించి అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండల ప్రజలకు అందుబాటులో ఉందన్న ఉద్దేశ్యంతో ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఉన్న ఖాళీ స్థలాన్ని గ్రామీణ క్రీడా మైదానానికి కేటాయించినట్లు తెలిపారు. ఆ మైదానంలో దాతల సహకారంతో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండా, ఎవరి అనుమతి లేకుండా ఎలా నిర్మాణ పనులు చేపడుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎవరికి ఎలాంటి సమాచారం లేకుండా కనీసం భూమి పూజ చేయకుండా రాత్రికి రాత్రే పనులు ప్రారంభించడం ఎంటని ప్రశ్నించారు. అందరికీ అమోదయోగ్యమైన, అన్ని గ్రామాలకు అందుబాటులో ఉండే స్థలాన్ని చూపుతామని, నిర్మాణ పనులు ఆపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నడ్డి లింగయ్య, ఎంపీటీసీ పులిమాల కృష్ణారావు, చెన్ను సుందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ మట్టపల్లి ప్రదీప్‌రెడ్డి, మిట్టపల్లి శ్రీనివాస్, నడ్డి లక్ష్మయ్య, నడ్డి సత్యం, శ్రీనివాసచారి, వల్లెం సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు రైతు దినోత్సవం

అడవిదేవులపల్లి : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం అడవిదేవులపల్లి, మొల్కచర్ల గ్రామాల్లోని రైతు వేదికల్లో నిర్వహించే ఉత్సవాలను రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారిని అర్చన శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఉదయం 9గంటలకు ఆయా క్లస్టర్ల పరిధిలోని రైతులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు సింగిల్‌విండో చైర్మన్లు, డైరెక్టర్లు, కోఆర్డినేటర్లు, రైతులు తరలిరరావాలని పిలుపునిచ్చారు.

చందంపేట : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శనివారం రైతు వేదికల వద్ద రైతు దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రైతు సమితి అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

పెద్దవూర : మండలంలోని పెద్దగూడెం గ్రామానికి చెందిన మల్‌రెడ్డి నారాయణరెడ్డి రోడ్డు ప్రమాదంలో గురువారం రాత్రి మృతి చెందారు. ఎమ్మెల్యే నోముల భగత్ శుక్రవారం నారాయణరెడ్డి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు సాదం సంపత్‌కుమార్, నాయకులు గజ్జెల లింగారెడ్డి, బెడుదూరి వెంకట్‌రెడ్డి, బోయ నరేందర్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, మెండె సైదులు, రాజేష్, మన్నెం రాము, కంచర్ల రంజిత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎక్కడా లేని పథకాలు తెలంగాణలో అమలు

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్


జాతీయజెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : దేశంలో ఎక్కడా లేని పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయని, ఈ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు,దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శుక్రవారం దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్రకుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక అరవై ఏండ్ల అభివృద్ధిని కేవలం 9ఏళ్ల పాలనలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేసి చూపించారన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో అమలు కాని సంక్షేమ పథకాలు ఒక్క తెలంగాణలోనే అమలవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపిరాం, డీఎస్పీ నాగేశ్వర్‌రావు, మారుపాకుల సురేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుభాష్, వైస్ చైర్మన్ రహత్‌అలీ, వెంకటయ్య, వెంకట్‌రెడ్డి, రాజు, కృష్ణ, సీఐలు, శంకర్, పరుశురాంలు ఉన్నారు.

సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం


మిర్యాలగూడ : జాతీయ జెండాను ఎగురవేస్తున్న డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్


దేవరకొండ : సోనియాగాంధీ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బాలూనాయక్

మిర్యాలగూడ : తెలంగాణ ఆవిర్భావ వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘంనగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మున్సిపల్ ఫ్లోర్ లీడర్‌తో కలిసి సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అలాగే దామరచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

హాలియా : తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం సోనియాగాంధీ వల్లే సాకారమైందని, తెలంగాణ ఏర్పాటు చేసిన ఘనత సోనియాదేనని కాంగ్రెస్ పార్టీ అనుముల మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

దేవరకొండ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ జాతీయజెండాను ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం పట్టణంలోని బస్టాండ్ వద్ద సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

త్రిపురారం : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాడుగులపల్లి : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు, మాజీ జెడ్పీటీసీ తండు సైదులుగౌడ్ సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

పెద్దవూర : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ చిత్రపటానికి శుక్రవారం మండల కేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. మండల కేంద్రంలోని నాగార్జునసాగర్– హైదరాబాద్ ప్రధాన రహదారిపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అనంతరం జెండాను ఆవిష్కరించారు.


పెద్దవూరలో ..


త్రిపురారంలో..


హాలియాలో ..